సాక్షి అనకాపల్లి

గురువారం । 22 । ఫిబ్రవరి । 2024

మేము సిద్ధం : సీఎం ప్లకార్డులతో అభిమానులు



ఆధ్యాత్మిక గుబాళింపు



యాగశాలలో రాజశ్యామల అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పూజలు చేస్తున్న సీఎం వైఎస్‌ జగన్‌



అమ్మవారి దీక్షా పీఠంలో పూజలు చేస్తున్న సీఎం వైఎస్‌ జగన్‌, పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి, ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామీజీలు



జమ్మి చెట్టుకు మొక్కుతున్న సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి

- వైభవంగా రాజశ్యామల యాగం
- క్రతువులో పాల్గొన్న సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి
- దాదాపు రెండున్నర గంటలపాటు పూజాది కార్యక్రమాల నిర్వహణ
- సీఎం వైఎస్‌ జగన్‌ను చూసేందుకు తరలివచ్చిన అశేష జనవాహిని
- ప్రతీ ఒక్కరితో ఆప్యాయంగా మాట్లాడిన సీఎం

పెందుర్తి: జగన్మాత సన్నిధిలో సర్వప్రాణి శ్రేయస్సు కోసం తలపెట్టిన రాజశ్యామల హోమంతో ఆధ్యాత్మికత గుబాళించింది. ఆ ఆధ్యాత్మిక క్రతువుకు ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి హాజరై భక్తజనంతో పాటు పండిత పెద్దలు.. వేద విద్యార్థులతో మమేకమై ఆత్మీయంగా పలకరించడంతో ప్రఖ్యాత ఆధ్యాత్మిక కేంద్రం పులకించింది. చినముషిడివాడలోని శ్రీశారదాపీఠంలో బుధవారం సందడి నెలకొంది. ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ముగింపు వేడుకలకు హాజరై దాదాపు రెండున్నర గంటలపాటు పీఠ ప్రాంగణంలోని వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడంతో ప్రాధాన్యత సంతరించుకుంది.

ఉట్టిపడిన ఆధ్యాత్మికత

రాజశ్యామల యాగంతో బుధవారం ఉదయం నుంచి శ్రీశారదా పీఠం వేదఘోషతో మార్మోగింది. మధ్యాహ్నం 12.27 గంటలకు ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి పీఠానికి చేరుకున్నారు. పీఠం ఆనవాయితీ ప్రకారం వేదపండితులు సీఎంకు సాదరస్వాగతం పలికారు. సంప్రదాయ వస్త్రధారణలో జగద్గురు సన్నిధిలోకి ప్రవేశించిన సీఎం వైఎస్‌ జగన్‌ పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి స్వామీజీ, ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామీజీలను కలుసుకుని అభివాదం చేసి ఆశీర్వచనం తీసుకున్నారు. అనంతరం స్వామీజీలు, వైఎస్సార్‌ సీపీ రీజినల్‌ కోఆర్డినేటర్‌, రాజ్యసభ సభ్యుడు వై.వి.సుబ్బారెడ్డితో కలిసి పీఠం అనుష్టాన దేవత శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారికి విశేష పూజలు జరిపారు. సుబ్రహ్మణ్యస్వామి, దాసాంజనేయస్వామి దర్శనం చేసుకున్నారు. జమ్మిచెట్టుకు ప్రదక్షిణ చేశారు. రాజశ్యామల యాగం పూర్ణాహుతిలో సీఎం పాల్గొని అద్వితీయ ఘట్టాన్ని ఆద్యంతం తిలకించారు. యాగ భస్మాన్ని స్వామీజీ స్వయంగా సీఎం వైఎస్‌ జగన్‌ నుదుట దిద్దారు. వేదపండితులకు సత్కారం చేశారు. పలువురు వేద విద్యార్థులను ముద్దు చేసి ఉత్సాహం నింపారు. సన్నిధానంలో స్వామీజీతో సీఎం పలు అంశాలపై చర్చించారు. ఇరువురు స్వామీజీలు సీఎంను ఘనంగా సత్కరించి శంకరాచార్యుల ప్రతిమను అందజేశారు.

ఎమ్మెల్యే అదీప్‌రాజ్‌కు శుభాకాంక్షలు

పీఠానికి వచ్చిన సీఎం వైఎస్‌ జగన్‌కు ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్‌ పుష్పగుచ్ఛం అందించి సాదర స్వాగతం పలికారు. అదీప్‌రాజ్‌ జన్మదినం కావడంతో సీఎం ఆత్మీయంగా ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు అందించారు. అదీప్‌రాజ్‌ కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటించారు.



నటరాజ స్వామికి పూజలు చేస్తున్న సీఎం వైఎస్‌ జగన్‌

పీఠ ప్రాంగణంలో సందడి

ముఖ్యమంత్రి హోదాలో వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి వరుసగా నాలుగోసారి పీఠానికి వచ్చారు. ఆయనతోపాటు పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారుల రాకతో పీఠం ప్రాంగణంలో సందడి నెలకొంది. పీఠానికి వచ్చే సాధారణ భక్తులతో పాటు సీఎంను చూసేందుకు తరలివచ్చిన భక్తులతో శారదా పీఠం పరిసర ప్రాంతాలు కిటకిటలాడాయి. భద్రతా కారణాల రీత్యా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులకు పీఠం తరపున ప్రసాద వితరణ చేపట్టారు.



అభిమాన నేతను చూసేందుకు తరలివచ్చిన ప్రజలు

దారి పొడుగునా నీరాజనం



అదిగో మన జగనన్న..



ప్రజలకు నమస్కరిస్తున్న సీఎం జగన్‌

- సీఎం జగన్‌కు ఘనస్వాగతం పలికిన ప్రజలు
- శారదా పీఠం వరకు రోడ్డుకిరువైపులా సిద్ధం ప్లకార్డుల ప్రదర్శన
- ప్రజలకు అభివాదం చేస్తూ మెల్లగా కదిలిన సీఎం

గోపాలపట్నం: ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డికి విశాఖ పర్యటనలో ప్రజల నుంచి ఘన స్వాగతం లభించింది. బుధవారం విశాఖ శ్రీ శారదా పీఠంలో పూర్ణాహుతిలో పాల్గొనేందుకు వచ్చిన ఆయనకు నీరాజనాలు పలికారు. తమ అభిమాన నేతను చూసేందుకు దారి పొడవునా అభిమానులు ఆసక్తి ప్రదర్శించారు. ఎండను సైతం లెక్కచేయకుండా గంటలకొద్ది వేచియుండి ఆయనపై ఉన్న అభిమానాన్ని, కృతజ్ఞతాభావాన్ని చాటుకున్నారు. పలు చోట్ల రోడ్డు మీదకు దూసుకువచ్చిన అభిమానులు, పార్టీ కార్యకర్తలు.. కారులో ఉన్న సీఎంతో సెల్ఫీలు తీసుకునేందుకు ప్రయత్నించారు. ముందుకు వస్తున్న అభిమానులు, పార్టీ కార్యకర్తలను అదుపు చేయడం పోలీసులకు కత్తి మీద సాములా మారింది. చిన్న, పెద్ద అనే తేడా లేకుండా ప్రతీ ఒక్కరూ ఓపికతో నిలబడి ప్లకార్డులు, జెండాలు ప్రదర్శిస్తూ తమ అభిమాన నేతకు ఘన స్వాగతం పలికారు. పలు చోట్ల తీన్‌మార్లు, తప్పెటగుళ్ల కళాకారులు ప్రదర్శనలు చేశారు.



సంక్షేమ సారథికి కృతజ్ఞతా వందనం

• వైఎస్సార్‌ సీపీలోకి జనసేన నాయకురాలు



విశాఖ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌ ఆధ్వర్యంలో 61వ వార్డు జనసేన సీనియర్‌ నాయకురాలు మునంపాక నాగమణి, అప్పారావు దంపతులు సీఎం వైఎస్‌ జగన్‌ సమక్షంలో వైఎస్సార్‌ సీపీలో చేరారు. సీఎం పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

న్యూస్‌రీల్‌

విశాఖ చేరుకున్న గవర్నర్‌ అబ్దుల్‌ నజీర్‌



గవర్నర్‌ అబ్దుల్‌ నజీర్‌కు స్వాగతం పలుకుతున్న విశాఖ కలెక్టర్‌ మల్లికార్జున, సీపీ రవిశంకర్‌

గోపాలపట్నం (విశాఖ): నగరంలో జరుగుతున్న మిలాన్‌–2024లో పాల్గొనేందుకు రాష్ట్ర గవర్నర్‌ అబ్దుల్‌ నజీర్‌ బుధవారం సాయంత్రం 5.29 గంటలకు ఢిల్లీ నుంచి విశాఖ చేరుకున్నారు. విశాఖ విమానాశ్రయంలో ఆయనకు కలెక్టర్‌ ఎ.మల్లికార్జున, జాయింట్‌ పోలీస్‌ కమిషనర్‌ ఫకీరప్ప, నేవీ అధికారులు స్వాగతం పలికారు. విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గంలో నగరంలోని నోవాటెల్‌ హోటల్‌కు గవర్నర్‌ బయలుదేరి వెళ్లారు.

మాఘ పౌర్ణమి పుణ్య స్నానాలకు ప్రత్యేక బస్సులు

అనకాపల్లి: మాఘ పౌర్ణమి జాతరను పురస్కరించుకుని ఈ నెల 23, 24 తేదీల్లో అనకాపల్లి, నర్సీపట్నం డిపోల నుంచి పూడిమడక, రేవుపోలవరం సముద్రంలో పుణ్య స్నానాలకు భక్తుల కోసం ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ప్రజా రవాణా శాఖ(ఆర్టీసీ) జిల్లా అధికారి కె.పద్మావతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23న సాయంత్రం 5 గంటల నుంచి స్థానిక నెహ్రూచౌక్‌ నుంచి 35 ప్రత్యేక బస్సులు నడుపుతున్నామన్నారు. వీటిలో వడ్డాది–2, చోడవరం–5, గోవాడ–2, అనకాపల్లి–16, అచ్యుతాపురం–10 పూడిమడకకు బస్సులు కేటాయించామన్నారు. నర్సీపట్నం డిపో నుంచి రేవుపోలెం సముద్ర స్నానానికి 35 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామని, అడ్డురోడ్డు–20, కొడవలపూడి–2, కత్రివానిపాలెం–3, నర్సీపట్నం–10 బస్సులు నడుపుతున్నామని పేర్కొన్నారు. సాధారణ టికెట్‌తో ప్రయాణికులు ప్రత్యేక బస్సులో ప్రయాణించొచ్చని సూచించారు.

ఎన్నాళ్లో వేచిన ఉదయం..

దశాబ్దాల కల నెరవేరుతున్న వేళ

- పూర్తయిన యలమంచిలి రైల్వే ఫ్లై ఓవర్‌ వంతెన నిర్మాణం
- బ్రిడ్జి పనులను అసంపూర్తిగా వదిలిపెట్టిన గత ప్రభుత్వాలు
- పట్టుదలతో పూర్తి చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం
- ఎమ్మెల్యే కన్నబాబురాజు చొరవతో పూర్తయిన ఫ్లైఓవర్‌ పనులు
- నేడు ప్రారంభించనున్న మంత్రులు దాడిశెట్టి రాజా,గుడివాడ అమర్‌నాథ్‌



ప్రారంభానికి సిద్ధమైన ఫ్లైఓవర్‌



కొత్తగా వేసిన అప్రోచ్‌ రోడ్డు

యలమంచిలి రూరల్‌: యలమంచిలి పరిసర ప్రాంత ప్రజల చిరకాల స్వప్నం నెరవేరుతున్న క్షణాలివి.. అభివృద్ధి, సంక్షేమం సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి రెండు కళ్లని మరోసారి రుజువు చేసే సన్నివేశమిది. పదిహేనేళ్లుగా నిలిచిపోయిన యలమంచిలి ఫ్లై ఓవర్‌ వంతెన నిర్మాణం ఎమ్మెల్యే కన్నబాబురాజు చొరవతో అనూహ్యంగా పూర్తయింది. ఈ ప్రాంత ప్రజలతోపాటు, యలమంచిలి మీదుగా రాకపోకలు సాగించే ప్రయాణికులు కూడా 'ఔనా.. ఇది నిజమా!' అని ఆశ్చర్యపోతున్నారు. గురువారం ఈ ఫ్లై ఓవర్‌ బ్రిడ్జిని మంత్రులు దాడిశెట్టి రాజా, గుడివాడ అమర్‌నాథ్‌, ఎంపీ డాక్టర్‌ బి.వి.సత్యవతి, స్థానిక శాసనసభ్యుడు కన్నబాబురాజు లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఇది తెలుసుకున్న ఈ ప్రాంత ప్రజలు ఉబ్బితబ్బిబ్బవుతున్నారు.

ఆ గేటు వద్దకు వచ్చేసరికి హడల్‌

యలమంచిలి పట్టణం మీదుగా బస్సులు, అనేక వాహనాల్లో ప్రయాణించే వారంతా యలమంచిలి రైల్వేగేటు వద్దకు చేరుకునేసరికి హడలిపోయేవారు. ఎందుకంటే కొన్ని దశాబ్దాల నుంచి ఈ రైల్వేగేటు ప్రయాణికుల పాలిట శాపంగా మారింది. ఎవరైనా విమానయానం చేద్దామనో, శుభకార్యానికి వెళ్దామనో బయలుదేరి ఈ గేటు మూతపడితే పుణ్యకాలం కాస్త గడచిపోయినట్టే అనేవారు. రోజుకు నాలుగైదు సార్లు అప్‌, డౌన్‌ లైన్లలో రెండు రైళ్లు వస్తే దాదాపు 20 నిమిషాల పాటు, ఒక్కోసారి మూడు, నాలుగు రైళ్లు వెళ్లే వరకు ఈ గేటు వేసేవారు. దీంతో ఎప్పుడు చూసినా రైల్వే గేటు వద్ద ట్రాఫిక్‌ అంతరాయం కలిగేది. ఇక అత్యవసర వైద్యం కోసం రోగులు, క్షతగాత్రులను తీసుకెళ్లే అంబులెన్సులు కూడా గేటు వద్ద నిలిచిపోవాల్సి వచ్చేది.

టీడీపీ పాలనలో తీవ్ర నిర్లక్ష్యం

యలమంచిలి రైల్వే గేటు వద్ద ఫ్లై ఓవర్‌ నిర్మించాలని, ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని 2009లో ఎమ్మెల్యే కన్నబాబురాజు ముఖ్యమంత్రి వైఎస్‌ రాజశేఖరరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఫ్లై ఓవర్‌ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో 2009 ఫిబ్రవరి 15న శంకుస్థాపన జరిగింది. ఆగమేఘాల మీద పనులు ప్రారంభించారు. వైఎస్సార్‌ మరణానంతరం కాంగ్రెస్‌ ప్రభుత్వం గానీ, ఆ తర్వాత టీడీపీ ప్రభుత్వం గానీ పట్టించుకోకపోవడంతో ఫ్లై ఓవర్‌ పనులు పూర్తిగా నిలిచిపోయాయి. ఎన్నిసార్లు ప్రజలు మొరపెట్టుకున్నా ఫలితం లేకపోయింది. ఈ పరిస్థితుల్లో 2024 ఎన్నికల్లోపే ఈ ఫ్లై ఓవర్‌ నిర్మాణం పూర్తి చేసి, ప్రజలకు అంకితమిస్తామని ఎమ్మెల్యే కన్నబాబురాజు హామీ ఇచ్చారు. నేడు ఆ హామీ నెరవేరబోతోంది. ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో పనులు పూర్తయ్యాయి. మళ్లీ కన్నబాబురాజు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే 15 ఏళ్ల తర్వాత వంతెన పనులకు మోక్షం కలగడం గమనార్హం. వంతెన ప్రారంభానికి సిద్ధం కావడంతో ఈ ప్రాంత ప్రజలు, యలమంచిలి మీదుగా రాకపోకలు సాగించే ప్రయాణికుల కల నెరవేరబోతోంది. వారంతా ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఆనందంగా ఉంది



దివంగత మహానేత వైఎస్‌ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు 2009లో రైల్వేగేటు వద్ద ఫ్లైఓవర్‌ నిర్మించాలని పనులకు శ్రీకారం చుట్టాం. ఆ తర్వాత టీడీపీ ప్రభుత్వంలో వంతెన పనులపై నిర్లక్ష్యం చూపారు. ఇపుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి పనులు పూర్తయ్యేలా కృషి చేశాను. నా హయాంలోనే వంతెన పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవడం ఆనందంగా ఉంది. ఇక్కడి ప్రజల చిరకాల స్వప్నం నా ద్వారా నెరవేరడం నాకెంతో సంతృప్తినిస్తోంది.

–యు.వి.రమణమూర్తిరాజు (కన్నబాబు), ఎమ్మెల్యే

ఏపీపీఎస్సీ పరీక్షలకు కంట్రోల్‌ రూమ్‌

తుమ్మపాల: జిల్లాలో ఈ నెల 25న ఏపీపీఎస్సీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా పరీక్ష కేంద్రాలకు చేరుకునేందుకు వీలుగా కలెక్టర్‌ కార్యాలయంలో కంట్రోల్‌ రూమ్‌ను ప్రారంభించినట్లు జాయింట్‌ కలెక్టర్‌ ఎం.జాహ్నవి తెలిపారు. కంట్రోల్‌ రూమ్‌ నంబరు 89242 22888కు ఫోన్‌ చేసి పరీక్షలకు సంబంధించిన సమాచారాన్ని పొందవచ్చున్నారు. సమస్య ఉంటే ఫిర్యాదు చేయాలన్నారు.

కుప్పంలో చంద్రబాబు ఓటమి ఖాయం

- ఈ విషయం భువనేశ్వరికీ తెలుసు
- ఎమ్మెల్సీ వరుదు కల్యాణి



ఎమ్మెల్సీ వరుదు కల్యాణి

కొమ్మాది: కుప్పంలో చంద్రబాబు ఓడిపోతారని భువనేశ్వరికి తెలుసని.. అందుకే బాబుకు విశ్రాంతి ఇచ్చి తాను పోటీ చేస్తానని మనసులో మాట చెప్పిందని ఎమ్మెల్సీ వరుదు కల్యాణి అన్నారు. బుధవారం వరుదు కల్యాణి మాట్లాడుతూ 14 ఏళ్లుగా ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు కుప్పం నియోజకవర్గాన్ని పట్టించుకోలేదన్నారు. వైఎస్సార్‌ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి కుప్పంను రెవెన్యూ డివిజన్‌గా, మున్సిపాలిటీగా చేశారని గుర్తు చేశారు. చంద్రబాబు సంగతి కుప్పం ప్రజలకు అర్థం అయిందని, ఇక బాబు రాజకీయాలకు రెస్ట్‌ చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ నెల 26న ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి రూ.450 కోట్లతో కుప్పం ప్రజలకు తాగునీరు అందించే ప్రాజెక్ట్‌ ప్రారంభిస్తారన్నారు. చంద్రబాబు 14 ఏళ్లలో చేయలేని అభివృద్ధిని.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఐదేళ్లలో చేసి చూపిందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కుప్పం నుంచి చంద్రబాబు లేదా భువనేశ్వరి ఎవరు పోటీ చేసినా ఓడిపోవడం ఖాయమన్నారు. కుప్పంతో సహా 175కు 175 ఎమ్మెల్యే స్థానాలను వైఎస్సార్‌ సీపీ గెలుచుకుంటుందన్నారు. దొంగ ఓట్లతో కుప్పం నుంచి చంద్రబాబు గెలుస్తున్నారని.. ఇప్పుడు దొంగ ఓట్లను తొలగించడంతో ఆయన అయోమయంలో పడ్డారన్నారు. సిద్ధం సభలకు లక్షలాదిగా ప్రజలు తరలివచ్చి.. సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదిస్తున్నారని ఎమ్మెల్సీ అన్నారు.

అర్హులందరికీ ఓటు హక్కు

- జేసీ జాహ్నవి



రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న జేసీ జాహ్నవి

తుమ్మపాల: జిల్లాలో అర్హులందరికీ ఓటు హక్కు కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టినట్లు జాయింట్‌ కలెక్టర్‌ ఎం.జాహ్నవి తెలిపారు. బుధవారం కలెక్టర్‌ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ అనర్హుల ఓట్ల తొలగింపులోనూ పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈవీఎం ఓటింగ్‌ విధానంపై అవగాహన కార్యక్రమాలు ముమ్మరం చేశామన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు చెప్పిన విధంగా కొత్తగా ఓటు హక్కు పొందిన వారితోపాటు యువ ఓటర్లకు కళాశాలలో అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఓటర్ల జాబితా తయారీలో అభ్యంతరాలు ఏమైనా ఉంటే తెలియజేయాలన్నారు. వీటిపై గత నెల రోజుల్లో 12,347 దరఖాస్తులు వచ్చాయని, వాటిలో 5,738 ఆమోదించి 650 తిరస్కరించామన్నారు. ఇంకా 5,959 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు పి.రామకృష్ణ కె.హరినాథబాబు, కొల్లి రావు, పి.నాగేశ్వరరావు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్‌ డి.రామ్మూర్తి, డీటీలు రవికుమార్‌, ఎస్‌.ఎ. తులసీరామ్‌ పాల్గొన్నారు.

రేపు జాబ్‌మేళా

కంచరపాలెం: ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ నేతృత్వంలో జిల్లా ఉపాధి కార్యాలయంలో ఈ నెల 23 టీవీఎస్‌ ట్రైనింగ్‌, సర్వీసెస్‌ కంపెనీలో 100 ఉద్యోగాల భర్తీకి జాబ్‌మేళా నిర్వహిస్తున్నారు. ఎంపికైన అభ్యర్థులు విశాఖతో పాటు అనకాపల్లి, విజయనగరం, శ్రీకాకుళం, కాకినాడ, రాజమండ్రి, విజయవాడల్లో ఉద్యోగం చేయాల్సి ఉంటుందని ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి సాయికృష్ణ చైతన్య ఓ ప్రకటనలో తెలిపారు. ఏదైనా డిగ్రీలో ఉత్తీర్ణత సాధించి 27 ఏళ్ల లోపు వయసు కలిగిన నిరుద్యోగులు ఇంటర్వ్యూకు అర్హులని, నెలకు రూ.25వేలు జీతం చెల్లిస్తారని వివరించారు. మరిన్ని వివరాలకు 92925 53352లో సంప్రదించవచ్చు.

క్లుప్తంగా

25న మందకృష్ణ మాదిగ సమావేశం

తుమ్మపాల : ఈ నెల 25న పట్టణంలోని న్యూకాలనీ రోటరీ కల్యాణ మండపం మాదిగ కులస్తుల ఉమ్మడి విశాఖ జిల్లాల సమావేశానికి ఎమ్మార్పీఎస్ మందకృష్ణ మాదిగ విచ్చేయనున్న ట్టు జిల్లా అధ్యక్షుడు యలక మల్లిబాబు తెలి పారు. ఈ మేరకు బుదవారం స్థల వేదికను ఎమ్మార్పీఎస్ నాయకులతో పరిశీలించామన్నా రు. ఉమ్మడి జిల్లాలో మాదిగలు, రెల్లి కులస్తుల సమస్యలపై చర్చిస్తామన్నారు. జిల్లా అధికార ప్రతినిధి, కొల్లి చిన్న అప్పారావు, ఏంఎస్‌పి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టమూరి మంగరాజు, జిల్లా కోశాధికారి చెవ్వేటి అప్పారావు, చెవ్వేటి కమల చంటి, వనమాల నాగభూషణం పాల్గొన్నారు.

18 కిలోల గంజాయితో ముగ్గురు అరెస్టు



గంజాయి నిందితులతో ఎస్‌ఐలు, పోలీసు సిబ్బంది

అనకాపల్లి : స్థానిక రైల్వేస్టేషన్‌లో పార్సిల్ కార్యాలయం వద్ద తమిళనాడు రాష్ట్రం మధు రైకు చెందిన ముగ్గురు వ్యక్తుల నుంచి 18 కేజీల గంజాయిని విశాఖ జీఆర్పీ పోలీసులు మంగ ళవారం స్వాధీనం చేసుకున్నారు. ముందస్తు సమాచారంతో అనకాపల్లి రైల్వేస్టేషన్‌లో పార్శిల్ కార్యాలయం వద్ద బ్యాగ్‌లు చెక్ చేస్తుం డగా, మధురైకి చెందిన శంకర్ పాండి, సెల్వకు మార్‌తో పాటు మరో జువెనైల్‌ల వద్ద 18 కేజీల గంజాయి పట్టుబడిందని విశాఖ జీఆర్పీ, అనకాపల్లి ఆర్పీఎఫ్ ఎస్‌ఐలు బి.బాలజీరావు, కె.నవీన్ బుధవారం చెప్పారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

వైభవంగా శ్రీవారికి పుష్పయాగం



ఎంవీపీ కాలనీ (విశాఖ): సెక్టార్–6లో కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి, శ్రీప్రసన్న ఆం జనేయస్వామి ఆలయంలో శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధ వారం ఉదయం మహాపూర్ణాహుతి, అభిషేకం నిర్వహించారు. సాయంత్రం జరిగిన కార్యక్ర మంలో శ్రీవారికి వైభవంగా పుష్పయాగం నిర్వ హించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పుష్పాలు తొలుత స్వామివారికి నివేదించారు.



సీఎంకు సాదర స్వాగతం

విశాఖ పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విమానాశ్రయంలో స్వాగతం పలుకుతున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి, శారదా పీఠంలో శాలువాతో సత్కరిస్తున్న ఎంపీ సత్యవతి

అబ్బురపరిచిన 'మిలాన్'

- మిలాన్ విలేజ్, సాంకేతిక ప్రదర్శనను ప్రారంభించిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్
- రక్షణ రంగ ఆవిష్కరణల స్టాళ్ల సందర్శన
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

విశాఖ సిటీ: అనేక దేశాల సంస్కృతి, సంప్రదా యాల మేళవింపుతో హస్త కళలు.. వస్త్రాలు.. వంట కాలు.. దేశ రక్షణ రంగ సత్తాను చాటేలా అధునా తన యుద్ధ సామగ్రి.. మిస్సైల్స్.. టార్పిడోలు.. డ్రోన్లు.. కనులవిందు చేసే సాంస్కృతిక ప్రదర్శన లు.. ఇలా అనేక ప్రత్యేకతలతో మిలాన్–2024 ప్రదర్శన 58 దేశాల నావికాదళాలకు చెందిన అధి కారులు, ప్రతినిధులను మంత్రముగ్ధులను చేసిం ది. ఒకవైపు మిలాన్ విలేజ్.. మరోవైపు రక్షణ రంగ సంస్థల ఆవిష్కరణల ప్రదర్శనను భారత రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ బుధవారం ఐఎన్ఎస్ శాతవాహనలో ప్రారంభించారు. ముందుగా ఇండి యన్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(ఫిక్కీ) సహకారంతో నిర్వహించిన మారిటైం సాంకేతిక ప్రదర్శనను కేంద్ర మంత్రి తిలకించారు. డీఆర్‌డీఓ, భారత్ డైనమిక్స్, ఇలా రక్షణ రంగ సంస్థల ఆవిష్క



మిలాన్ సావనీర్‌ను ఆవిష్కరించిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

రణలు, వాటి విశిష్టతలను తెలుసుకున్నారు. అనం తరం మిలాన్ విలేజ్‌లో ఇండోనేషియా, శ్రీలంక, మయన్మార్, బంగ్లాదేశ్, వియత్నాం ఇలా పలు దేశాలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు.

ఆకట్టుకున్న ఆవిష్కరణలు

మిలాన్ విలేజ్ సంప్రదాయాలకు అద్దం పట్టగా.. మారిటైం సాంకేతిక ప్రదర్శన అందరినీ అబ్బుర పరిచింది. ఒకవైపు వందల కిలోమీటర్ల దూరం నుంచి శత్రుదేశాల స్థావరాలను తుత్తునీయలు చేసే మిసైల్స్.. మరోవైపు శత్రువుల మిస్సైల్స్‌ను సమర్థవంతంగా ఎదుర్కొనే యాంటీ మిస్సైల్స్ సిస్టమ్స్‌ను ప్రదర్శనలో ఉంచారు. అలాగే భారత్ డైనమిక్స్, ఎల్ అండ్ టీ, భారత్ ఎలక్ట్రానిక్స్,



కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు జ్ఞాపికను అందజేస్తున్న దృశ్యం

ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, గార్డెన్ రీచ్ షిప్ బిల్డర్స్ లిమిటెడ్ సంస్థలతో పాటు డిఫెన్స్ రం గంలో స్టార్టప్ సంస్థలు సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ లిమిటెడ్, దక్షా అన్‌మ్యాన్డ్ సిస్టమ్స్ లిమిటెడ్, సైఫ్ ఆటోమేషన్ లిమిటెడ్ ఆవిష్కరణలు భారత రక్షణ రంగ సామర్థ్యాన్ని తేటతెల్లం చేశాయి. 58 దేశాలకు చెందిన నావికాదళాలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొని ప్రదర్శనను తిలకించారు. ఈ ప్రదర్శన 23వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు మిలాన్ ప్రదర్శనకు వచ్చిన వివిధ దేశాల ప్రతినిధుల కోసం కొనసాగనుంది. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన ప్రత్యేక సాంస్కృతిక కార్యక్ర మాలు అందరినీ అలరించాయి.

పలు రైళ్లు రద్దు.. రీషెడ్యూల్

తాటిచెట్లపాలెం: పార్వతీపురం–గుమడ స్టేషన్ల మధ్య జరుగుతున్న పనుల కారణంగా ఈ మార్గం లో ప్రయాణించే పలు రైళ్లను ఆయా తేదీల్లో రద్దు చేసినట్లు వాల్తేర్ డివిజన్ సీనియర్ డీసీఎం ఎ.కె. త్రిపాఠి తెలిపారు. మరికొన్ని రైళ్లు రీషెడ్యూల్, దారి మళ్లిస్తున్నట్లు వెల్లడించారు. ఈ మార్పులు గమనిం చి ప్రయాణికులు రైల్వేకు సహకరించాలని ఆయన కోరారు.

రద్దు చేసిన రైళ్లు..

ఈ నెల 29 నుంచి మార్చి 5వ తేదీ వరకు విశా ఖపట్నం–రాయ్‌పూర్–విశాఖపట్నం (08527/08528) పాసింజర్ స్పెషల్‌ను ఇరువైపులా రద్దు చేశారు. ఈ నెల 29 నుంచి మార్చి 5వరకు విశాఖప ట్నం–భవానీపట్న(08504) స్పెషల్, మార్చి ఒకటి నుంచి 5 వరకు భవానీపట్న–విశాఖపట్నం (08503) స్పెషల్ పాసింజర్, ఈ నెల 29 నుంచి మార్చి 5 వరకు విశాఖపట్నం– కోరాపుట్ (08545) పాసింజర్ స్పెషల్, ఈ నెల 29 నుంచి మార్చి 6 వరకు కోరాపుట్–విశాఖపట్నం (08546) పాసింజర్ స్పెషల్ రద్దయ్యాయి. మార్చి ఒకటి నుం చి 4 వరకు విశాఖపట్నం– కోరాపుట్ (18512) బై వీక్లీ ఎక్స్‌ప్రెస్, మార్చి 2 నుంచి 5 వరకు కోరాపుట్–విశాఖపట్నం (18511) బై వీక్లీ ఎక్స్‌ప్రె స్‌లను రద్దు చేశారు.

రీ షెడ్యూల్ చేసిన రైళ్లు ఇవే..

- ఈ నెల 29న ఎర్నాకుళం–టాటా (08190) స్పెషల్ ఎక్స్‌ప్రెస్ 2 గంటలు ఆలస్యంగా 9.15 గం టలకు బయలుదేరుతుంది.
- మార్చి ఒకటో తేదీన ఈరోడ్– సంబల్‌పూ ర్(08312) స్పెషల్ ఎక్స్‌ప్రెస్ 2 గంటలు ఆలస్యం గా మధ్యాహ్నం 3.45 గంటటలకు బయలుదే రుతుంది.
- మార్చి 3న విశాఖపట్నం–లోకమన్యా తిలక్ టెర్మి నస్ (22847) సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ సుమారు 5.30 గంటలు ఆలస్యంగా మధ్యాహ్నం 1.50 గంట లకు బయలుదేరుతుంది.
- మార్చి 2, 4వ తేదీల్లో నాందేడ్–సంబల్‌పూ ర్(20810) సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ 4 గంటలు ఆల స్యంగా రాత్రి 8.30 గంటలకు నాందేడ్‌లో బయ లుదేరుతుంది.

దారి మళ్లించిన రైళ్లు ఇవే..

- ఈ నెల 28న గాంధీధాం–పూరి (22973) సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ మళ్లించబడిన మార్గంలో వయా టిట్లాఘడ్– కేరేజంగా– ఖుర్దారోడ్ మీదుగా నడుస్తుంది.
- ఈ నెల 28, మార్చి 3వ తేదీల్లో ఎర్నాకుళం–టా టా(18190) సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ వయా విజయ నగరం–పలాస–జరోలి–టాటా మీదుగా నడుస్తుం ది.
- ఈ నెల 29, మార్చి 3వ తేదీల్లో టాటా–ఎర్నా కుళం (18189) సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ వయా టాటా–జరోలి–పలాస–విజయనగరం మీదుగా నడుస్తుంది.
- ఈ నెల 29, మార్చి 2, 3, 5వ తేదీల్లో విశాఖపట ్నం–నిజాముద్దీన్(12807) సమతా ఎక్స్‌ప్రెస్ వయా దువ్వాడ–విజయవాడ–బల్హార్షా మీదుగా నడుస్తుంది.
- ఈ నెల 29, మార్చి 1, 2, 4వ తేదీల్లో నిజా ముద్దీన్– విశాఖపట్నం(12808) సమతా ఎక్స్‌ప్రెస్ వయా బల్హార్షా– విజయవాడ–దువ్వాడ మీదుగా నడుస్తుంది.
- ఈ నెల 29, మార్చి 1, 2, 5వ తేదీల్లో పూరి–అ హ్మదాబాద్ (12843) సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ వయా ఖుర్దారోడ్– కేరేజంగా– టిట్లాఘడ్ మీదుగా నడుస్తుంది.
- ఈ నెల 29, మార్చి 2, 3, 4వ తేదీల్లో అహ్మదా బాద్–పూరి (12844) సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ వయా టిట్లాఘడ్ –కేరేజంగా– ఖుర్దారోడ్ మీదుగా నడుస్తుంది.
- మార్చి 2న పూరి–గాంధీధాం (22974) సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ వయా ఖుర్దారోడ్–కేరేజంగా– టిట్లాఘడ్ మీదుగా నడుస్తుంది.

లేటరైట్‌ను కొల్లగొట్టింది అయ్యన్నపాత్రుడే

- టీడీపీ హయాంలో రాష్ట్రం సర్వనాశనం
- లోకేష్ పులి కాదు....శుద్ధ పప్పు
- ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



నర్సీపట్నం : టీడీపీ హయాంలో రాష్ట్రాన్ని సర్వనా శనం చేశారని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ధ్వజమెత్తారు. సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక టీడీపీ నాయకుడు నారా లోకేష్ ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని మండిపడ్డారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నారా లోకేష్ చేపట్టిన శం ఖారావం సభలకు ప్రజల నుంచి స్పందన కరువైంద న్నారు. ఈ నెల 20న నర్సీపట్నంలో నిర్వహించిన లోకేష్ సభకు పట్టుమని రెండు వేల మంది కూడా రాలేదన్నారు. ఇదే నర్సీపట్నంలో ఇటీవల నిర్వహిం చిన వైఎస్సార్‌సీపీ సామాజిక సాధికార బస్సు యాత్ర బహిరంగ సభకు 40 వేల మంది వచ్చా రన్నారు. చంద్రబాబు, పవ న్‌కళ్యాణ్ ఎన్ని గిమ్మిక్కులు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. లోకేష్ పులి కాదు..శుద్ధ పప్పు అని ఎద్దేవా చేశారు. లేటరైట్ గురించి మాట్లాడే అర్హత టీడీపీ నాయ కులకు లేదన్నారు. లేటరైట్ ముసుగులో వందల కోట్లు దోచుకున్న దొంగలు మీ బాబు చంద్రబాబు, అయ్యన్నపాత్రుడే అన్నారు. పుచ్చకాయల దొంగ భుజాలు తడుముకున్నట్టు...లేటరైట్ దోపిడీదా రుడు అయ్యన్నపాత్రుడుని పక్కన పెట్టుకొని నామీద బురదజల్లడం సరికాదన్నారు. టీడీపీ హయాంలోనే ఇసుక, లేటరైట్ దోపిడీ జరిగిందన్నారు. అధికారం లోకి వస్తే నాతవరానికి జూనియర్ కళాశాల తెస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వం జూనియర్ కళాశాలను మంజూరు చేస్తూ 20 రోజుల క్రితమే జీవో ఇచ్చిందన్నారు.

కమనీయం..కేశవస్వామివారి కల్యాణం



శ్రీదేవి, భూదేవి సమేతుడైన కేశవస్వామివారికి కల్యాణం జరిపిస్తున్న వేద పండితులు



స్వామివారి కల్యాణం చూసేందుకు వచ్చిన భక్త జనం

- కన్నుల పండువలా స్వామివారి బ్రహోత్సవాలు

చోడవరం : రమణీయం..కమనీయం...కేశవస్వా మివారి కల్యాణం. శ్రీదేవి,భూదేవి సమేతుడైన కేశ వస్వామి కల్యాణం కన్నుల పండువగా జరిగింది. స్వామివారి 751వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగం గా వారం పాటు చోడవరం కేశవస్వామి ఆలయం లో ఉత్సవాలు జరుగుతున్నాయి. దీనిలో భాగంగా స్వామివారి కల్యాణం బుధవారం అర్ధరాత్రి అంగ రంగవైభవంగా జరిగింది. కల్యాణాన్ని చూసేం దుకు వందలాది మంది భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణం పెళ్లిసందడి నెలకొంది. ప్రత్యే కంగా రకరకాల పండ్లు, పూలతో అలంకరించిన కల్యాణ మండపంలో శ్రీదేవి,భూదేవి సమేతుడైన కేశవస్వామివారి ఉత్సవ విగ్రహాలకు ఘనంగా కల్యాణాన్ని జరిపారు. ఆస్థాన అర్చకులైన సీతా రామాచార్యులు ఆధ్వర్యంలో వేదపండితులు స్వామివారి కల్యాణం జరిపించారు. స్వామివారి తరపున తాళిబొట్టును శ్రీదేవి, భూదేవికి వేసి, ముత్యాల తలంబ్రాలు వేసి కల్యాణం కమనీయం గా జరిపారు. పట్టువస్త్రాలు ధరించిన జంటలు ఈ కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పప్పల జయదేవ్, దేవదాయ, ధర్మదాయశాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సత్యనారాయ ణమూర్తి, ఉత్సవ కమిటీ చైర్మన్ అలమండల ఈశ్వరరావు పాల్గొన్నారు. ఉత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం నుంచి రాత్రి వరకు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. తిరుమల, తిరుపతి దేవస్థానం దాస సాహిత్య ప్రాజెక్టు బృందం పురం దరదాసు కీర్తనలు ఆలపించారు. సరిపల్లి భాస్రమ్మ, పావని అన్నమయ్య సంగీతఝురి ఆధ్వర్యంలో సంపూర్ణ సుందరాకాండ పారాయణం చేశారు.

జాబ్ మేళాలో 91 మందికి ఉద్యోగాలు

చోడవరం రూరల్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశా లలో బుధవారం నిర్వహించిన జాబ్ మేళాలో 91 మంది నిరుద్యోగ యువత ఉద్యోగాలను పొందా రు."స్వచ్ఛంద సేవా సంస్థ నిర్మాణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యోగ మేళాకు హాజరైన యువతీ యువకులలో అటు కంపెనీలకు, ఇటు నిరుద్యోగు లైన యువతకు అన్ని విధాలా కళాశాల యాజ మాన్యం సహాయ సహకారాలను అందచేసింది. ఎంపికైన వారికి నియామక పత్రాలను కళాశాల ప్రిన్సిపాల్ టి.రాధాకృష్ణ అందచేశారు. పది కంపె నీలు ఎంపికలు చేపట్టగా 300 మంది వరకు నిరుద్యోగ యువత హాజరయ్యారు. ఇటువంటి ఉద్యోగ మేళాలను తరచూ నిర్వహించనున్నట్టు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాధాకృష్ణ తెలిపారు. ఎం పికైన వారిలో 32 మంది యువతులు, 59 మంది యువకులు ఉన్నారు. నవత రోడ్ ట్రాన్స్‌పోర్టు 13 మంది, అపోలో ఫార్మశీ 10 మంది, హెటిరో లేబ్ 14మంది, ముత్తూట్ ఫైనాన్స్ ముగ్గురు, హీరో మోటో కార్ప్ ఐదుగురు, ఎస్ఎస్ ఇన్‌స్ట్రుమెంట్స్ 11మంది, ఎస్ఎస్ ఇన్‌స్టుమెంట్స్ ఫర్ పాలిటెక్ని క్‌కు 30 మంది ఎంపికయ్యారు. కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ కోఆర్డినేటర్ హెచ్.సుధీర్, సీనియర్ అధ్యాపకులు ఎస్ఎం.రఫీయుద్దీన్, వి.అప్పల నాయుడు, వి.రత్నభారతి, ఎన్.ఎస్.ఎస్. పివోలు బి.పిచ్చమ్మ, డి.మాల్యాద్రి, లక్ష్మీమంగమ్మ, ఐ.వి. వి.సత్యవతి, పిడి మూర్తి ల్గొన్నారు.



ఉద్యోగ నియామక పత్రం అందిస్తున్న దృశ్యం

నదిలో స్నానానికి దిగి విజయవాడ వాసి మృతి



దుర్గాప్రసాద్(ఫైల్)

అనకాపల్లి : విజయవాడ కార్పొరేషన్‌లో శానిటరీ ఉద్యోగిగా పనిచేస్తున్న బంగారు దుర్గా ప్రసాద్(40) మండలంలో తుమ్మపాల చిన్నయ్యపేట శారదాన దిలో మంగళవారం సాయంత్రం స్నానానికి దిగి ప్రమాదవశాత్తూ నీటిలో మునిగి మృతి చెందినట్టు పట్టణ ఎస్ఐ సత్యనారాయణ చెప్పారు. వివరాలివి. తుమ్మపాల గ్రామానికి చెందిన కుటుంబ సభ్యుల వివాహానికి బంగారు దుర్గాప్రసాద్ కుటుంబ సమేతం గా మంగళవారం వచ్చారు. అదేరోజు సాయంత్రం దుర్గాప్రసాద్, కుమారుడు దిలీప్ శారదానదిలో స్నానానికి దిగారు. అయితే దుర్గాప్రసాద్ నీటిలో మునిగిపోయాడు. మృతదేహాన్ని బుధవారం తెల్లవారుజామున శారదానది నుంచి వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం ఎన్టీ ఆర్ ఆస్పత్రికి తరలించినట్టు ఎస్ఐ చెప్పారు. మృ తుడి భార్య బంగారు సంతోషి నూకలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్టు ఎస్ఐ చెప్పారు.

గంటా శ్రీనివాస్‌కు ఇమేజ్ వచ్చేలా మాట్లాడొద్దు

- జనసేన కార్యకర్తలపై పార్టీ నేత నాగబాబు ఆగ్రహం

తుమ్మపాల/మునగపాక: అనకాపల్లి డంపింగ్ యార్డ్ నుంచి చెత్త తరలింపుపై మాజీ మంత్రి గం టా శ్రీనివాసరావుకు సానుకూలంగా జనసేన కార్య కర్తలు మాట్లాడడంతో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. అన కాపల్లి జీవీఎంసీ కార్యాలయంలో గల డంపింగ్ యార్డ్‌ను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 14 ఏళ్లుగా పట్టణం మధ్యలో డంపింగ్ యార్డ్ వల్ల ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వాలు పట్టించుకో లేదని విమర్శించారు. అక్కడ ఉన్న జనసేన సీని యర్ కార్యకర్తలు కల్పించుకుని అనకాపల్లి జీవీఎం సీలో విలీనం అవ్వడంతో అప్పుడు మంత్రిగా ఉన్న గంటా శ్రీనివాసరావు చెత్త పేరుకు పోకుండా ట్రక్కుల ద్వారా విశాఖలోని మధురవాడ డంపింగ్ యార్డ్‌కు తరలించేలా చర్యలు తీసుకున్నారని చెప్పారు. దీంతో నాగబాబు వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జనసేనతో సంబంధం లేని ఏ రాజకీయ నాయకుడ్ని హైలైట్ చేసేలా మాట్లా డొద్దంటూ హెచ్చరించారు. చెత్త రీసైక్లింగ్ యూనిట్ విశాఖలో ఉన్నప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా తీసుకురావ లసి ఉందన్నారు. మునగపాక మండలంలోని ఉమ్మలాడ శారదానది పరివాహక ప్రాంతంలోని గొడారి ఆనకట్టను నాగబాబు పరిశీలించారు. జన సేన–టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చాక గొడారి ఆనకట్ట సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. జనసేన అనకాపల్లి, యల మంచిలి నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌లు పరుచూరి భాస్కరరావు, సుందరపు విజయ్‌కుమార్ ఆయన వెంట ఉన్నారు.



ఉమ్మలాడ వద్ద గొడారి ఆనకట్టను పరిశీలిస్తున్న నాగబాబు

లంకవానిపాలెంలో అగ్నిప్రమాదం

- 10 ఎకరాల్లో మామిడి, జీడి, యూకలిప్టస్, టేకు చెట్ల దగ్ధం
- బాధిత రైతులను పరామర్శించిన జెడ్పీటీసీ అనురాధ



లంకవానిపాలెంలో కాలిపోయిన తోటలను పరిశీలిస్తున్న అనురాధ

కె.కోటపాడు : లంకవానిపాలెం గ్రామంలో ప్రమాదవశాత్తూ జరిగిన అగ్నిప్రమాదంలో మామిడి, జీడి, టేకు, యూకలిప్టస్ తోటలు బుధవారం కాలిపోయాయి. లంకవానిపాలెం నుండి పిండ్రంగి వెళ్లే మార్గంలో సుమారు 10 ఎకరాల్లో గల పెనగంటి కాటమ్మ, వెంక య్యమ్మ, వేచలపు దొరబాబు, కె.ముసలినాయుడుతో సహ మరో ఆరుగురు రైతులకు చెం దిన పొలాల్లో ఈ తోటలు మంటల్లో కాలిపోయాయి. మధ్యాహ్నం సమయంలో ఒక్కసా రిగా మంటలు తోటల్లో అలముకోవడంతో స్థానికులు అగ్నిమాపక అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. అగ్ని ప్రమాదం జరిగిన సమాచారాన్ని స్థానిక సర్పంచ్ వేచలపు దొరబాబు డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడుకు ఫోన్‌లో వివరించారు. దీంతో వెంటనే రెవెన్యూ అధికారులకు డిప్యూటీ సీఎం బూడి అగ్నిప్రమాద సమాచారం తెలిపి, బాధిత కుటుంబాలను ఆదుకునే చర్యలను తీసుకోవాలని సూచించారు. లంకవానిపాలెం గ్రామంలో అగ్నిప్రమాదంలో రైతులకు జరిగిన నష్టం వార్తను తెలుసుకున్న జెడ్పీటీసీ ఈర్లె అనురాధ గ్రామానికి వచ్చారు. అగ్నిప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి, మామిడి, జీడి, యూకలిప్టస్ తోటలు కాలిపోయిన రైతులను పరామర్శించి వారిని ఓదార్చారు. ప్రభుత్వం నుంచి మం జూరు అయ్యే పరిహారాన్ని సకాలంలో అందేలా చర్యలను తీసుకోవాలని రెవెన్యూ సిబ్బం దికి ఆమె తెలిపారు. సర్పంచ్ వేచలపు దొరబాబు, ఎంపీటీసీ నెక్కల గోపి, రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ సూరి, గ్రామ రెవెన్యూ అధికారి ఈశ్వరరావు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం బోల్తా పడి రైతు దుర్మరణం

యలమంచిలి రూరల్ : కూరగాయలు కొనుగోలు చేయడానికి వారపు సంతకు వెళ్తుండగా ద్విచక్రవాహనం బోల్తా పడి రైతు మృతి చెందగా, మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. బుధ వారం సాయంత్రం మండలంలోని పురుషోత్తపురం సమీపంలో 16వ నంబరు జాతీయ రహ దారిపై జరిగిన ఈ ప్రమాదానికి సంబంధించి పోలీసులు అందజేసిన వివరాలివి. రుక్మిణీ పురం గ్రామానికి చెందిన రైతు రాజాన సత్యనారాయణ (67), పుదే రాజారావు ద్విచక్రవాహ నంపై పురుషోత్తపురంలో జరుగుతున్న వారపు సంతకు వెళ్తుండగా పురుషోత్తపురం గ్రామా నికి సమీపంలో రోడ్డు అంచు దగ్గర వీరు ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనం బోల్తా పడింది. తీవ్రంగా గాయపడిన ఇద్దరినీ చికిత్స కోసం 108 వాహనంలో అనకాపల్లి ఎన్టీఆర్ వైద్యాల యానికి తరలిస్తుండగా రైతు రాజాన సత్యనారాయణ మృతి చెందాడు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు యలమంచిలి రూరల్ ఎస్ఐ పైల సింహాచలం తెలిపారు.

సోషల్ ఆడిట్ గ్రామసభ

రాంబిల్లి : దిమిలిలో బుధవారం సోషల్ ఆడిట్ గ్రామసభను నిర్వహించారు. ఈ నెల 16 నుంచి 21 వరకు ఈ గ్రామంలో 2022–2023 సంవత్సరంలో జరిగిన పనులకు సంబంధిం చి ఈ ఆడిట్‌ను నిర్వహించినట్టు సోషల్ ఆడిట్ డీఆర్పీ యు. శ్రీనివాసరావు అన్నారు. ఉపాధిహామీ పథకంలో చేసిన పనులకు సంబంధించి రూ.72, 59,157 వేతనాల ఖర్చుతో పాటు మెటీరియల్ ఖర్చు రూ.11,100కు సంబంధించి ఆడిట్ చేశామన్నారు.

క్లుప్తంగా

మిరియాల కాలనీలో ఆధార్ కేంద్రం ప్రారంభం



ఆధార్ కేంద్రంలో సేవలందిస్తున్న ఉద్యోగి

అనకాపల్లి: స్థానిక మిరియాలకాలనీ సచివాలయం పరిధిలో కొత్తగా ఆధార్ సెంటర్‌ను మంగళవారం ప్రారంభించారు. జీవీఎంసీ పరిధిలోని సచివాలయాల్లో దశల వారీగా ఆధార్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నారు. ఆయా ప్రాంతాల ప్రజలకు కొత్త కార్డుల జారీ, పాతకార్డుల్లో మార్పులు, చేర్పులు చేసుకునేందుకు ఈ సెంటర్లలో సేవలందిస్తున్నారు. ఈ సెంటర్ సేవలు ప్రతి రోజు మధ్యాహ్నం సమయంలో సచివాలయం పరిధిలో ప్రజలకు అందుబాటులో లభిస్తాయి. మిరియాల కాలనీలో కేంద్రాన్ని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి జాజుల రమేష్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఘనంగా కన్యకాపరమేశ్వరి ఆలయ వార్షికోత్సవాలు

అనకాపల్లి: స్థానిక మెయిన్‌రోడ్డులో గల శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ఆలయ శత వార్షికోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. రెండో రోజైన బుధవారం కన్యకాపరమేశ్వరి అమ్మవారికి నిత్యార్చన, విశేష ఆరాధన, నీరాజన మంత్ర పుష్ప సమర్పణ తదితర కార్యక్రమాలు నిర్వహించినట్టు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కోరుకొండ బుచ్చిరాజు చెప్పారు. ఆలయానికి వచ్చే భక్తులకు అమ్మవారి ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు బిళ్ల పాటి కృష్ణకుమార్, కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు, భక్తులు పాల్గొన్నారు. గురువారం ఉదయం 1008 గాజులతో సహస్ర నామార్చన నిర్వహించనున్నట్టు ఆలయ అధ్యక్షుడు బిళ్లపాటి కృష్ణకుమార్ చెప్పారు.

నేడు 'వలంటీర్లకు వందనం'

కశింకోట: స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం ఉదయం 11 గంటలకు వలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు ఎంపీపీ కలగా లక్ష్మి, మండల వైఎస్సార్ సీపీ సచివాలయ కన్వీనర్ కలగా గున్నయ్యానాయుడు తెలిపారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్ సీపీ ముఖ్య నాయకులు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు హాజరు కావాలని కోరారు.

బెల్లం ధరలు



అనకాపల్లి మార్కెట్‌కు బుధవారం 8,012 బెల్లం దిమ్మలు వచ్చాయి.

దిమ్మల రకం	కనిష్ట ధర	గరిష్ట ధర
స్పెషల్ రకం	3,700	4,710
మొదటి రకం	3,530	4,310
రెండో రకం	3,460	3,760
మూడోరకం	3,250	3,450

అనకాపల్లి సినిమాలు

ఈగల్	: రాజా
నాగద్వీపం (తెలుగు)	: సత్యనారాయణస్క్రీన్-1
మేడెన్ వెబ్(2షోలు)	: సత్యనారాయణస్క్రీన్-2
యాత్ర-2	: షిర్డిసాయి
ఊరు పేరు భైరవకోన	: పర్తిసాయి
ఓయ్	: వెంకటేశ్వర
నా సామిరంగ	: శ్రీసత్య
హనుమాన్	: రామచంద్ర

రక్త నిల్వలు

అనకాపల్లి: స్థానిక ఎన్టీఆర్ వైద్యాలయ రక్తనిధి కేంద్రంలో 74 యూనిట్ల రక్తం నిల్వ ఉంది. ఎ పాజిటివ్-22 యూనిట్లు, బి పాజిటివ్-31 యూనిట్లు, ఒ పాజిటివ్-19 యూనిట్లు, ఏబీ పాజిటివ్-2 యూనిట్ల శుద్ధి చేసిన రక్తం నిల్వఉంది. అవసరమైన వారు వైద్యాలయం బ్లడ్‌బ్యాంకు టెక్నీషియన్ యు.లోకేష్ (ఫోన్ నంబర్ 9703619706) ను సంప్రదించవచ్చు.

గ్యాస్ సమాచారం

అనకాపల్లి: ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా బుధవారం 413 మంది గ్యాస్ బుక్ చేసుకున్నారు. గతంలో బుక్ చేసుకున్న వారిలో 367 మందికి సిలిండర్లు సరఫరా చేశారు. వివరాలకు ఇండేన్‌గ్యాస్ ఏజెన్సీ(ఫోన్ నంబర్ 08924223595)ని సంప్రదించవచ్చు.

'ఆరోగ్య సురక్ష'కు విశేష స్పందన



రోగితో మాట్లాడుతున్న వైద్యుడు నాగేంద్ర



ఉచితంగా మందులు అందజేస్తున్న ఫార్మసిస్టు



జగనన్న ఆరోగ్య సురక్షలో కంటి పరీక్ష చేస్తున్న వైద్యుడు

- 354 మందికి వైద్య పరీక్షలు

అనకాపల్లి: స్థానిక గొల్లవీధి యూపీహెచ్‌సీలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత వైద్యశిబిరానికి విశేషస్పందన లభించింది. జీవీఎంసీ 83వ వార్డు భీమునిగుమ్మం సచివాలయం పరిధిలో వివిధ వ్యాధులతో బాధపడుతున్న 354 మందికి స్పెషలిస్టు వైద్యులు వైద్య సేవలందించారు. ఈ సందర్భంగా యూపీహెచ్‌సీ వైద్యుడు నాగేంద్ర మాట్లాడుతూ ఇక్కడ పరీక్షించిన ఓ గర్భిణిని స్థానిక ఎన్టీఆర్ వైద్యాలయానికి తరలించామని, 45మందికి కళ్లాఅద్దాలు ఉచితంగా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. శిబిరానికి వచ్చిన రోగులకు 120 రకాల మందులు, 10 నుంచి 15 రకాల రక్తపరీక్షలు చేసినట్టు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది, ఆశావర్కర్లు, సచివాలయం ఉద్యోగులు, వలంటీర్లు, అంగన్‌వాడీ ఉద్యోగులు పాల్గొన్నారు.



రోగి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న ఉద్యోగి

మందులు ఉచితంగా ఇచ్చారు



15 రోజుల నుంచి నడుంనొప్పితో బాధపడుతున్నాను. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. గతంలో ఆరోగ్యం బాగోలేదంటే ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి పరీక్షలు చేయించుకునే వాళ్లం. ఇప్పుడు ఇంటివద్దకే వచ్చి వైద్యసేవలందిస్తున్నారు.

– డి.అప్పలనరసమ్మ, భీమునిగుమ్మం

మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యవర్గం



సమావేశంలో పాల్గొన్న కాంట్రాక్ట్ కార్మికులు

తుమ్మపాల: మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) స్థానిక ఎన్టీఆర్ ఆస్పత్రి శాఖ కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా వడ్డాది పోలరావు, అధ్యక్షుడిగా వి.అప్పలరాజు, కార్యదర్శి సింగంపల్లి సత్యవతి, కోశాధికారి సామ్మదుల రాజు, ఉపాధ్యక్షుడు యర్రంశెట్టి వెంకటి, సహాయ కార్యదర్శి బొమ్మల లోవరాజు, సభ్యులు గూడూపు ఝాన్సీ, ఎర్రంశెట్టి వినోద్, జగన్నాథం, లక్ష్మి, జ్యోతి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూడోట ప్రకాష్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు ఎల్.వి. రమణ, కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ కోన లక్ష్మణ పాల్గొన్నారు.

రూ.50 లక్షలతో రోడ్ల నిర్మాణం



కశింకోటలోని గవరపేట మధ్య వీధిలో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు

కశింకోట: మండలకేంద్రం కశింకోటలో రూ.50 లక్షలతో సిమెంటు రోడ్ల నిర్మాణ పనులు బుధవారం చేపట్టారు. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మంజూరు చేసిన నిధులతో స్థానిక గవరపేట మధ్య వీధి నుంచి సంతబయల దుర్గమాంబ ముఖ ద్వారం వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టారు. మేదర వీధి నుంచి కనకమహాలక్ష్మి వీధికి వెళ్లే రోడ్డు, ఉప్పునీటి దిబ్బ, రౌతు వీధి ప్రాంతాల్లో సిమెంట్ రోడ్లను నిర్మించనున్నట్లు వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు తెలిపారు.

ఐద్వా సమావేశాల వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



ఐద్వా జాతీయ కార్యవర్గ సమావేశాల వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు



ఐద్వా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచార ర్యాలీ

అనకాపల్లి: ఐద్వా జాతీయ కార్యవర్గ సమావేశాలను ఈనెల 23 నుంచి 25వ తేదీ వరకూ విశాఖ ఐద్వా కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు బి.ప్రభావతి తెలిపారు. స్థానిక దొడ్డి రామునాయుడు భవనం వద్ద బుధవారం కార్యవర్గ సమావేశాల వాల్‌పోస్టర్లను ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రంలో కృష్ణా జిల్లాలో 1936వ సంవత్సరంలో మహిళా సంఘం ఏర్పడిందని నేటి వరకూ దేశవ్యాప్తంగా మహిళ సమస్యలపై నిరంతం పోరాటాలు చేస్తున్నామన్నారు. 1981 నుంచి అఖిలభారత సంఘంలో భాగమై ఐద్వాగా ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యవర్గ సభ్యులు డి.డి.వరలక్ష్మి, జి.సుభాషిని, సూర్యప్రభ, ఆర్.లక్ష్మి, యు.నాగమణి తదితరులు పాల్గొన్నారు.

కశింకోటలో ర్యాలీ

కశింకోట: మహిళా హక్కుల పరిరక్షణ కోసం విశాఖలో జరగనున్న ఐద్వా జాతీయ బహిరంగ సభ, మహా ర్యాలీకి అధిక సంఖ్యలో మహిళలు, కార్మిక, కర్షక సంఘాల నాయకులు, సభ్యులు, మేధావులు తరలిరావాలని ఐద్వా జిల్లా నాయకురాలు డి.డి.వరలక్ష్మి కోరారు. కశింకోటలో ఈ మేరకు బుధవారం ప్రచార ర్యాలీ నిర్వహించి, ఐద్వా జాతీయ కార్యవర్గ సమావేశాల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా హక్కుల పరిరక్షణ కోసం గురువారం విశాఖలోని సరస్వతి జంక్షన్ నుంచి సెంట్రల్ పార్కు వరకు ర్యాలీ, అనంతరం బహిరంగ సభ జరుగుతాయన్నారు. దేశం నలుమూలల నుంచి మహిళా ప్రతినిధులు హాజరు కానున్నారన్నారు. ఈ నెల 23 నుంచి ఐద్వా జాతీయ కార్యవర్గ సమావేశాలు కూడా జరగనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వివిధ సంఘాల ప్రతినిధులు అమ్మాజీ, సూర్యలక్ష్మి, శ్రీదేవి, మాలెమ్మ, సాయిరాం, పూర్ణమ్మ, పెంటమ్మ, లక్ష్మి, పాల్గొన్నారు.

శతశాతం ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన



బీఎల్‌వోల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్డీవో చిన్నికృష్ణ

తుమ్మపాల: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో శతశాతం ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆర్డీవో ఎ.జి.చిన్నికృష్ణ అన్నారు. పట్టణంలో రోటరీ క్లబ్ హాలులో జరిగిన బీఎల్‌వోల శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పోలింగ్ బూత్‌ల పరిధిలో ప్రతి ఓటును బీఎల్‌వోలు క్షుణ్ణంగా పరిశీలించి, ఓటు హక్కు వినియోగంపై వారికి తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. వృద్ధులు, వికలాంగుల వివరాలు సేకరించి వారికి ప్రత్యేక సౌకర్యాల కల్పనకు నివేదిక ఇవ్వాలని తెలిపారు. పాఠశాలలు, కళాశాలల్లో కూడా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటుచేయాలని ఆదేశించారు. పోలింగ్ బూత్‌ల్లో చేపట్టాల్సిన చర్యలపై ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని చెప్పారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయాలని తెలిపారు. అనర్హుల ఓట్ల తొలగింపుపై దృష్టి సారించి, వివరాలు ఇవ్వాలన్నారు. యువ ఓటర్లకు ఓటు హక్కు వినియోగంపై ప్రత్యేక శిబిరాల ద్వారా డెమో ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జోనల్ కమిషనర్ అప్పలనాయుడు, డీటీ శ్రీరామూర్తి, కశింకోట, అనకాపల్లి పట్టణ, మండల అధికారులు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

గుడివాడలో ఘనంగా వెంకన్న కల్యాణం



శ్రీ వేంకటేశ్వరస్వామికి కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

ఎస్.రాయవరం: గుడివాడ గ్రామంలో నిర్మాణం చేసిన శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ 6 వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం వారి సౌజన్యంతో నిర్మాణం చేసిన ఈ ఆలయంలో ప్రతి ఏడాది వార్షికోత్సవం పురస్కరించుకుని వేడుకలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. బుధవారం స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవ మూర్తులకు కల్యాణం నిర్వహించారు. అనంతరం భక్తులు స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో భారీ అన్న సమారాధన జరిపారు. కార్యక్రమంలో శ్రీపతిరాజు, అచ్యుతరామరాజు, శ్రీరామ్మూర్తిరాజు, ప్రసాదరాజు, బాపిరాజు, రామలింగరాజు పాల్గొన్నారు.

శ్రీకృష్ణ ఆలయంలో ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న భక్తులు

మునగపాక : స్థానిక శ్రీ కృష్ణుని దేవాలయ ప్రాంగణంలో బుధవారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఉదయం నుంచి ఆలయ ప్రాంగణంలో విగ్రహాలకు పూజలు చేశారు. భక్తిశ్రద్ధలతో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలు జరిగాయి. విగ్రహాలను గ్రామంలో ఊరేగించారు. గురువారం ఆలయ ప్రారంభోత్సవంలో భాగంగా పలు కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు.

వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు



విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న కుమారస్వామి, శివరాం

తుమ్మపాల: విజయరామరాజుపేట గ్రామదేవత మరిడిమాంబ అమ్మవారి పండగ సందర్భంగా పబ్లిక్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గ్రామదేవత మహిమ అనే అంశంపై బుధవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పట్టణంలో గల పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతిభ కనబరచిన పది మంది విద్యార్థులను ఎంపిక చేసి వారికి సంస్థ జాతీయ సమన్వయకర్త ఆడారి కుమారస్వామి, కమిటీ చైర్మన్ ఆళ్ల శివరాం సత్యనారాయణ, బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి డీఏవీ స్కూల్ విద్యార్థిని జి.మాణిక్య గౌరీ, ద్వితీయ బహుమతి జీవీఎంసీ హైస్కూల్ విద్యార్థిని కె.మేఘన రాజ్యలక్ష్మి, తృతీయ బహుమతి జీవీఎంసీ టౌన్ గర్ల్స్ హైస్కూల్ విద్యార్థిని వై.హిందు, నాల్గవ బహుమతి సాయి శక్తి హైస్కూల్ విద్యార్థిని యశస్విని, ఐదో బహుమతి సిటీ పబ్లిక్ హైస్కూల్ విద్యార్థి ఎం.కుష్మిత్ పొందారు. వీరితో పాటు మరో ఐదుగురు విజేతలుగా ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామకమిటీ ప్రతినిధులు ఆళ్ళ సూర్య రామకృష్ణ, బొబ్బిలి అప్పారావు, పిట్ల బుద్దీశ్వరరావు, ఉగ్గిన నర్సింగరావు, పలకా సత్యనారాయణ, పబ్లిక్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ బొబ్బిలి సురేష్ పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



రోగులతో యోగాసనాలు వేయిస్తున్న యోగా శిక్షకురాలు చంద్రిక

అనకాపల్లి: నిత్యం యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా జీవించవచ్చని ఎన్టీఆర్ వైద్యాలయం ఆవరణలో గల ఆయుర్వేద వైద్యాలయం వైద్యులు కె.లావణ్య తెలిపారు. స్థానిక ఆయుర్వేద వైద్యాలయంలో బుధవారం ఉచితగా యోగా శిక్షణ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి, మాట్లాడారు. ప్రభుత్వం ఆయుర్వేద వైద్యాలయం పరిధిలో కొత్తగా బి.అప్పారావు, ఎం.చంద్రిక అనే ఇద్దరు యోగా శిక్షకులను నియమించినట్టు చెప్పారు. బి.అప్పారావు నియోజకవర్గంలో వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థినీవిద్యార్థులకు, ఎం.చంద్రిక ఆయుర్వేద ఆస్పత్రికి వచ్చే రోగులకు ఉచితంగా యోగా శిక్షణ ఇస్తారని చెప్పారు. దీర్ఘకాలిక సమస్యలతో బాధపడే రోగులకు యోగా ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మానసిక ఒత్తిడిని తగ్గించేందకు నిత్యం యోగా చేయాలని తెలిపారు. అంతకుముందు రోగులతో యోగాసనాలు చేయించారు.

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

అనకాపల్లి: నియోజకవర్గంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయా పోస్టుల భర్తీకి ఈనెల 23 నుంచి 29వ తేదీ వరకూ దరఖాస్తులను స్వీకరించనున్నట్టు సీడీపీవో కె.ప్రభావతి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. అనకాపల్లి మండలంలో వెంకుపాలెంలో టి.వెంకుపాలెం అంగన్‌వాడీ కార్యకర్త (ఓసీ), కూండ్రం, సుందర్యపేట, తుమ్మపాల-1 ఆయా పోస్టులు(ఓసీ), జీవీఎంసీ పరిధిలో 80వ వార్డులో పీలాపోతునాయుడు వారివీధిలో ఆయా పోస్టు(ఓసీ), కశింకోట మండలంలో మాసయ్యపేట పంచాయతీ గోకువానిపాలెం ఆయా పోస్టు (ఓసీ), పెరాంటాలపాలెం ఆయా (ఓసీ)పోస్టుల భర్తీకి నిరుద్యోగుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు పేర్కొన్నారు.

21 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్కులైన స్థానికులు అర్హులని తెలిపారు. బయోడేటా, పదోతరగతి మార్కుల సర్టిఫికెట్, స్థానిక నివాస ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్, రేషన్‌కార్డు జెరాక్స్ కాపీలు తీసుకుని నేరుగా జిల్లా స్త్రీ శిశుసంక్షేమ కార్యాలయంలో గానీ, పోస్టుద్వారా గానీ ఈనెల 29 తేదీ 5 గంటల లోపు అందజేయాలని ఆమె కోరారు. మరిన్ని వివరాలకు దగ్గరలో సీడీపీవో కార్యాలయం అధికారులను సంప్రదించాలని ఆమె తెలిపారు.

అమ్మభాషను మరవొద్దు

- ఘనంగా తెలుగుభాషా దినోత్సవం



తెలుగు భాష పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు



తెలుగుతల్లి విగ్రహానికి పూలమాలలు వేసిన బల్లా నాగభూషణం

తుమ్మపాల: ఎట్టి పరిస్థితుల్లోను అమ్మ భాషను మరవరాదని ప్రముఖ రచయిత, కవి, నాటక కర్త, విమర్శకులు డాక్టర్ కె.జి.వేణు తెలిపారు. డాక్టర్ హిమశేఖర్ డిగ్రీ కళాశాలలో తెలుగు భాష పరిరక్షణ సమితి, రాంకీ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మాతృభాషా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. తెలుగు భాషను రక్షించుకునే బాధ్యత భవిష్యత్తులో విద్యార్థులదేనని అన్నారు. రచయిత, బహు గ్రంథ కర్త అడపా రామకృష్ణ మాట్లాడుతూ ఎందరో గొప్ప పండితులు, రాజులు తెలుగు భాషను వేనోళ్ల కొనియాడారని, తెలుగు అంత తీయనైన భాష మరొకటి లేదని చెప్పారు. తెలుగు భాష పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కోయిలాడ రామ్మోహన్ మాట్లాడుతూ తెలుగు భాష అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు చెప్పారు. తెలుగు భాష భవిష్యత్తుకు మరిన్ని కార్యక్రమాల నిర్వాహణకు ప్రోత్సహిస్తాని హిమశేఖర్ విద్యా సంస్థల అధినేత జనార్దన్ తెలిపారు. అంతకుముందు తెలుగు భాషపై పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ప్రిన్సిపాల్ శ్రీధర్, రచయితలు జి.రంగబాబు ,మాధవి సనారా, శిష్టా తమ్మిరాజు, అమరజ్యోతి, గాయత్రి, జి.ఎల్.ఎన్. శాస్త్రి, రూపా పాల్గొన్నారు.

అనకాపల్లి: ప్రపంచ భాషల్లో తెలుగు భాష రెండో స్థానంలో నిలవడం ఎంతో గొప్ప విషయమని, తెలుగు భాష తియ్యదనం ఏ భాషలో లేదని, దేశభాషలందు తెలుగు లెస్స అన్ని శ్రీ కృష్ణ దేవరాయలు చెప్పారని సిద్ధార్థా సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థపకుడు బల్లా నాగభూషణం అన్నారు. మాతృ భాషాదినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక మెయిన్‌రోడ్డు వస్‌వేట్రాఫిక్ జంక్షన్ వద్ద గల తెలుగుతల్లి విగ్రహానికి బుధవారం ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించి, మాట్లాడారు. తెలుగు భాష ఔన్నత్యాన్ని చాటిచెప్పడానికి అందరూ కృషిచేయాలని ఆయన కోరారు. అనంతరం మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పట్నాల కృష్ణమోహన్, కార్యదర్శి వినకోట నీలేశ్ గుప్తా, సభ్యులు రొబ్బి మల్లేశ్వరరావు, బొడ్డు సోమరాజు, పెదిరెడ్ల సుజాత తదితరులు పాల్గొన్నారు.

బీమా పథకాలపై అవగాహన

తుమ్మపాల: ప్రధానిమంత్రి జీవనజ్యోతి బీమా, సురక్ష పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఏపీజీవీబీ తుమ్మపాల శాఖ మేనేజర్ డి.స్వాతి తెలిపారు. మండలంలోని మామిడిపాలెం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఆమె ప్రభుత్వ బీమా పథకాలపై అవగాహన కల్పించారు. ఇటీవల మృతి చెందిన గోడగాల కాంతమ్మ కుమార్తెకు రూ.2 లక్షల బీమా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

27న కశింకోట మండల సమావేశం

కశింకోట: మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 27న నిర్వహించనున్నట్టు ఎంపీడీవో కె.శేషుబాబు తెలిపారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 10.30 గంటలకు ఎంపీపీ కలగా లక్ష్మి అధ్యక్షతన జరిగే సమావేశంలో పలు అంశాలపై చర్చించనున్నట్టు తెలిపారు.

మద్యం సీసాలతో వ్యక్తి అరెస్టు

కశింకోట: మండలంలోని చెరకాం గ్రామంలో విక్రయించడానికి పది మద్యం సీసాలు తరలిస్తుండగా బుధవారం పట్టుకున్నట్టు హెచ్‌సీ సూర్యారావు తెలిపారు. బి.ధనుంజయ చెరకాంలోని తన కిరాణా దుకాణంలో విక్రయించడానికి తరలిస్తుండగా అరెస్టు చేసి, మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్టు హెచ్‌సీ తెలిపారు.

30 మద్యం సీసాల పట్టివేత



పట్టుకున్న మద్యం సీసాలతో ఎస్‌ఐ రమణయ్య

కోటవురట్ల : అక్రమంగా మద్యం తరలిస్తున్న ఓ వ్యక్తినుంచి పోలీసులు మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఎస్‌ఐ రమణయ్య తెలిపిన వివరాలివి. కైలాసపట్నం జంక్షన్‌లో వాహనాల తనిఖీ చేస్తుండగా రాట్నాలపాలేనికి చెందిన బత్తుల అప్పారావు అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై మద్యం సీసాలను తరలిస్తూ పట్టుబడ్డాడు. అతనిపై కేసు నమోదు చేసి 30 మద్యం సీసాలు, దిచక్రవాహనాన్నిస్వాధీనంచేసుకున్నారు.

సరస్వతీదేవి, వినాయకుడు విగ్రహాల ఆవిష్కరణ



గోకివాడలో సరస్వతీదేవి విగ్రహ ఆవిష్కరణ

రాంబిల్లి : గోకివాడ, మూలకొత్తూరు, మూలజంప పాఠశాలల్లో సరస్వతీదేవి, వినాయకుని విగ్రహాలను వైఎస్సార్‌సీపీ నేత ఎన్.వి. సూర్యనారాయణ ఆవిష్కరించారు. గోకివాడ ఎంపీటీసీ సభ్యుడు అల్లవరపు నాగేశ్వరరావు(బాబ్జి) ఈ విగ్రహాలను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ విగ్రహాలను పాఠశాలల్లో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులు బాగా చదువుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు అల్లవరపు బాబ్జి, దిమిలి పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జ్ సిరసపల్లి రామారావు, మూలజంప సర్పంచ్ అచ్చియ్యానాయుడు, గోకివాడ ఉప సర్పంచ్ నారాయణరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు గోవిందరావు, రాఘవరావు పాల్గొన్నారు.

డ్రోన్ వినియోగంపై అవగాహన



విద్యార్థులతో ఉపాధ్యాయులు, శిక్షకులు

రాంబిల్లి : రాంబిల్లి ఉన్నత పాఠశాలలో రెండు రోజుల పాటు డ్రోన్‌పై నిర్వహించిన శిక్షణ బుధవారం ముగిసింది. టెకీ బోట్ సొల్యూషన్స్ ప్రతినిధులు 30 మంది విద్యార్థులకు రెండు రోజుల పాటు శిక్షణ ఇచ్చారు. డ్రోన్ తయారీ, వినియోగం, ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. శిక్షణలో పాల్గొన్న విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం వేణుగోపాల్, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ వర్మ పలువురు ఉపాధ్యాయులు, టెకీ బోట్ సొల్యూషన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.